

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


సోమవారం | 14 | జూలై | 2025 | పేజీలు : 13

## శాకంబరిదేవిగా కోటగండి మైసమ్మ

గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని కోటగండి మైసమ్మ ఆలయంలో అమ్మవారు భక్తులకు శాకంబరీదేవిగా దర్శన మిచ్చింది.ఏటా ఆషాఢమాసంలో కోట మైసమ్మ ,రేణుకా ఎల్లమ్మ తల్లిని శాకంబరీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ అర్చకులు మణిదీప్ తెలిపారు.సోమవారం ఉదయం కూడా భక్తులకు అమ్మవారు శాకంబరీదేవిగా దర్శనమిస్తారని,భక్తులకు కూరగాయలు ప్రసాదంగా పంపిణీ చేస్తామని మణిదీప్ పేర్కొన్నారు.

# వ్యాధుల సమరం..!



### వాతావరణ మార్పులతో దోమల విజృంభణ

### పెరుగుతున్న వైరల్ ఫీవర్ బాధితులు

### పట్టణాలు, గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య): వాతావరణ మార్పులు, ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడి అక్కడే నీళ్లు నిలువడం లోపించిన పారిశుద్ధ్యంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమల విజృంభనతో ఉమ్మడి జిల్లాలో రోజు రోజుకు జ్వర పీడితుల సంఖ్య పెరుగుతుంది.వాతావరణ మార్పులతో జ్వరాలు ప్రబలుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పల్లెలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక మిగతా 2లో..



## పల్లెల్లో స్థానిక పోరు..

- గ్రామాల్లో ఆశావహుల సందడి
- అధికార పార్టీలో తీవ్రపోటి
- పార్టీకోసం కష్టపడ్డవారిని గుర్తించాలంటున్న కాంగ్రెస్ నేతలు
- రిజర్వేషన్ల కోసం ఎదురుచూపు
- రంగంలో నిలిచేందుకు పోటాపోటీ
- స్థానిక ఎన్నికల్లో తమదే విజయం అంటున్న బీఆర్ఎస్,బీజేపి
- స్థానిక బరిలో నిలిచేందుకు యువత ఆసక్తి
- త్వరలోనే స్థానిక షెడ్యూల్ విడుదల
- గీసుగొండలో ఆరెండు వర్గాలపై అందరి చూపు

2 లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బీసీ రిజర్వేషన్ శాతాన్ని ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్తలు వివరించాలి
- గాంధీభవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమైన మంత్రి సీతక్క
- సమావేశంలో పాల్గొన్న ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్



### నాగేంద్ర స్వామి ఆలయంలో

## టీపీసీసీ చీఫ్ పూజలు



2 లో

## నాగేంద్ర స్వామి ఆలయంలో టీపీసీసీ చీఫ్ పూజలు



గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ప్రసిద్ధమైన ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్- కళ్యాణి దంపతులు ఉదయం ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.అంతకు ముందు ఆలయ అర్చకులు డాక్టర్ శ్రీమాన్ సముద్రాల సుదర్శనాచార్యులు,శ్రీ హర్షలు వారికి పూర్ణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.కార్యక్రమంలో భక్తులు,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ములుగు, సూర్యప్రతినిధి జులై 13 (మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేలా కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు.గాంధీభవన్లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖా దనసరి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే దిశగా అడుగులు వేయాలని, ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంపును ప్రజలకు అర్థమయ్యేలా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వారి రాజకీయ ఎదుగుదల కోసం కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, బీసీలకు అర్థమయ్యేలా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. అలాగే ఎన్నో ఏండ్ల నుండి ఎస్సీ ఎ.బి.సి.డి.వర్గీకరణ సమస్య కూడా కాంగ్రెస్ పార్టీ పరిష్కరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రజల్లోకి చేరేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అని, కార్యకర్తలు లేనిదే కాంగ్రెస్ పార్టీ లేదని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.



# వ్యాధుల సమరం...!


మొదటి పేజీ తరువాయి..

దోమలు వృద్ధి చెందుతు న్నాయి. ఈ ప్రభావం ప్రజారోగ్యం పై పడి ఆసుపత్రుల్లో జర్వ పడితుల బాధితులు పెరిగి పోతున్నారు. చాలా మంది ఆసుపత్రులకు వెళ్ల లేక ఇంటి వద్దే చికిత్స పొందుతున్నారు. రానున్న రోజుల్లో జ్వరాల ప్రభావం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అదికాకుండా డెంగ్యూ ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

### పారిశుద్ధ్యం అస్తవ్యస్తం...

ఉమ్మడి జిల్లాలోని పట్టణాలలో పాటు గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్య స్తంగా తయారైంది. డ్రైయినేజీల్లో రోజుల తరబడి పూడిక తీయకపోవడంతో రోడ్లు పైనే మురుగు పారుతోంది. ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదరం వేయడంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్య స్తంగా తయారై దోమలు విజృంభిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల వైరల్ ఫీవర్లు పెరి గాయి. అంతేకాకుండా దోమ కాటుతో ప్రమాదకరమైన డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం పూర్తి కాగా ప్రత్యేకా ధికారుల పాలన కొనసాగుతుంది. అ యితే ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ఎక్కడ కన్పించడం లేదని గ్రామాల్లోని ప్రజలు పేర్కొంటున్నారు. వానాకాలం





నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సి ఉండగా క్షేత్ర స్థాయిలో ఎక్కడా ఆ పరిస్థితి కన్పించడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల బెడద అధికంగా ఉంది. దీంతో జనం సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు.

# పల్లెల్లో స్థానిక పోరు

గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)పంచాయతీ ఎన్నికలు ఆగస్టు చివరలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.తొలుత మండల,జిల్లా పరిషత్ పాలకవర్గాలకు ఎన్నికలు,ఆ తరువాత పంచాయితీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించడంతో ఆశావహుల్లో ఆనందం కనిపిస్తోంది.19 నెలలు కాలంగా పంచాయతీలకు,16 నెలలుగా పరిషత్లకు పాలకవర్గాలు లేకపోవడంతో పాలన ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లింది.పంచాయతీల పాలకవర్గాల గడువు తీరడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే నిధులు నిలిచాయి.పాలకవర్గాలు ఉంటేనే కేంద్రం నిధులను విడుదల చేస్తుంది.దీంతో ప్రస్తుతం పల్లెల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రంనుంచి నిధుల విడుదలకు బ్రేకులు పడ్డాయి.కులగణన సర్వే పూర్తి కావడంతో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలచేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుండడంతో ఆశావహులు పరుగులు పెడుతున్నారు.గీసుగొండ మండలం లో 21పంచాయతీ, 1జడ్పీటీసీ,1మండల పరిషత్ స్థానాలు ఉన్నాయి.తొలుత మండల,జిల్లా పరిషత్ ఆతరువాత పంచాయతీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయ సందడి మొదలైంది.

### రిజర్వేషన్లపై ఉత్కంఠ !

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతామని శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది.అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదు.దీంతో బీసీ రిజర్వేషన్లను తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.త్వరలోనే రిజర్వేషన్లపై క్లారిటీ రానుంది.

### రంగం సిద్ధం చేసుకుంటున్న ఔత్సాహికులు

గ్రామపంచాయతీ సర్పంచ్లుగా పోటీచేసేందుకు పలువురు ఔత్సాహిక నాయకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నారు.ఈ సారి యువత స్థానిక ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.గ్రామాల్లో ఇప్పటికే ఆశావహులు పెళ్లిళ్లు,చావులకు విధిగా హాజరవుతున్నారు.అదేవిధంగా విరాళాలు,సేవాసంస్థల ద్వారా కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలను తీసుకువచ్చి ప్రదర్శనలు,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎవరైనా మృతిచెందితే వారి కుటుంబాలను పరామర్శించడంతోపాటు తోచిన రీతిలో ఆర్థిక సాయంచేస్తున్నారు.పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలను తీసుకెళ్తూ వారిని సంతృప్తి పరుస్తున్నారు. తెల్లచొక్కా,తెల్లప్యాంటు వేసుకొని గ్రామంలో తిరుగుతూ కనబడ్డవారికి నమస్కరిస్తూ కుశల ప్రశ్నలు వేస్తున్నారు. కార్యాలయాల్లో పనులను దగ్గరుండి చేయించిపెడుతున్నారు.ఇలా ఎక్కడ అవకాశముంటే అక్కడ సేవా




కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం జనంలో ఉండేలా చూసుకుంటున్నారు. దేవాలయాలు నిర్మిస్తుంటే భారీ విరాళాలు సైతం అందజేస్తున్నారు.

### రంగంలో నిలిచేందుకు పోటాపోటీ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పదేళ్లపాటు స్థానిక సంస్థల్లో అవకాశాలు దక్కించుకోలేకపోయిన ద్వితీయ,తృతీయశ్రేణి నాయకులు ఈసారి ఎలాగైనా సర్పంచ్గా,ఎంపీపీగా, జడ్పీటీసీ సభ్యుడిగా గెలవాలనే సంకల్పంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు.శాసనసభ,పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకోసం శ్రమించిన కార్యకర్తలు స్థానిక సంస్థల్లో పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు.మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలతో పాటు కీలకనేతల ఆశీస్సులు పొందడం ద్వారా స్థానిక సంస్థల్లో అధికార కాంగ్రెస్ కండువాతో బరిలో దిగాలనే సంకల్పంతో పలువురు నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు పట్టువదలకుండా గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతున్నారు.పంచాయతీ ఎన్నికల్లో బలమైన పోటీ ఇస్తామని,పార్టీ అండగా నిలిస్తే ఎంతవరకైనా పోరాడతామని నేతలను కోరుతున్నారు. మరోవైపు బీజేపీ సైతం ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు ద్వితీయ స్థానానికి రావడంతో ఆ ఊపుని కొనసాగించాలని, గ్రామాల్లోనూ జెండా ఎగరవేయాలని పట్టుదలగా ఉన్నారు.మొత్తానికి గ్రామాల్లో స్థానిక సమరం వేడెక్కనుంది.

ఆధిపత్యం కోసం పోటీపడుతున్న అధికార పార్టీకి చెందిన రెండు వర్గాలు గీసుగొండ మండలంలో స్థానిక ఎన్నికలలో పోటీ పడటానికి అధికార పార్టీలో తీవ్ర పోటీ ఉంది.స్థానిక ఎమ్మెల్యే వర్గంతో పాటు కొండా వర్గం బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్నారు.ఒకే పార్టీ నుండి రెండు వర్గాలు పోటీపడి ఆధిపత్యం చెలాయించేందుకు సిద్ధమవుతున్నారు.అధికార పార్టీలో ఎవరు చివరికి బరిలో ఉంటారో...ఎవరు నెగ్గుతారో వేచి చూడాలి.

# సీఎం గా రేవంత్ రెడ్డి చరిత్ర లో నిలిచిపోతారు



## మండల యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ

### బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు పై హర్షాతిరేకాలు

### ప్రజా ప్రభుత్వం గా మరోసారి నిరూపణ అయింది

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



కమలాపూర్ జూలై 13 మేజర్ న్యూస్ సూర్య : సార్వత్రిక ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ ల హామీ ని నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయడాన్ని అభినందిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ కూడలి వరకు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బొంకూరి కుమార్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇప్పటివరకు ఏ రాష్ట్రం కూడా బీసీ లకు రాజకీయ పరంగా,ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం గా మరొకసారి నిరూపణ అయింది అని పేర్కొన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ పట్ల కాంగ్రెస్ పార్టీ కి తప్ప మరే పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. రాజకీయ పరంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం యువత ఎదురుచూస్తోందని తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహకారంతో మండలంలో యువతకు ఎక్కువ సీట్లు వచ్చేలా ప్రభుత్వ పెద్దలను కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్, ఇల్లంతకుంట దేవస్థాన డైరెక్టర్ నారాయణరెడ్డి, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులకు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.2.5 లక్షల విరాళం



గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య) : మనుగొండ గ్రామంలో కాష్ణాల గడ్డ వద్ద నుండి పొలాలకు వెళ్ళడానికి రైతులు,రజకులు ఇబ్బందులు పడుతుండటంతో సామాజిక సేవకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి వారికి అండగా నిలిచారు.సొంతంగా రూ.2.5 లక్షలు విరాళంగా అందజేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి బ్రిడ్జి పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో,ఒగ్గె రవి,తోట కమలాకర్,కుల పెద్ద చాపర్తి నాగరాజు,లింగోల్ల రాజు,మాజీ సర్పంచ్ కనకయ్య,చాపర్తి సాంబయ్య,పేర్ల ఆగయ్య,చాపర్తి మొగిలి,చాపర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విలక్షణ నటులు కోట శ్రీనివాస్ రావు మరణం తీరని లోటు



పరకాల, జూలై 13, మేజర్ న్యూస్ సూర్య : ప్రముఖ సినీ నటులు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమ కు తీరని లోటు అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారని తన విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని తెలిపారు. ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు . కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు.

## నూతన కమిటీని అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు



గణపురం జులై 13 మేజర్ న్యూస్ సూర్య:ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 110 ఓట్లతో గెలుపొందిన అధ్యక్షులు రగోత్తం ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా ఎల్దండి రాకేష్ లు ఎన్నిక కాగా వారిని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదార్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్, తదితరులు అభినందించారు.

## నేడు మంత్రి పర్యటన

### కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారంలో పర్యటించనున్న మంత్రి శ్రీధర్ బాబు

### ప్రారంభోత్సవానికి సిద్ధమైన భవనాలు

### బోర్ల గూడెంలో నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవన శంకుస్థాపన



కాటారం, జూలై 13, మేజర్ సూర్య న్యూస్: కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం మండలాల్లో సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పర్యటిస్తున్నారు. మహాదేవపూర్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో హైదరాబాద్ జివివిఈ ఎన్జీవో వారి ద్వారా 650 మంది విద్యార్థులకు స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్ అందజేయనున్నారు. కాటారం మండల కేంద్రంలోని బి.ఎల్.ఎమ్ గార్డెన్ లో ఐదు మండలాల స్వయం సహాయక మహిళ గ్రూపులకు వడ్డీ లేని రుణాల కింద రు.70 లక్షలు, భీమ కింద రు.74 లక్షల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. మహ ముత్తారం మండలంలో కోటి 20 లక్షల తో నూతనంగా నిర్వహించిన ఎంపీడీవో కార్యాలయం భవనాన్ని, నూతన పిఎసిఎస్ భవనాన్ని ప్రారంభించనున్నారు. వన మహోత్సవ కార్యక్రమం, బోర్ల గూడెం నూతన గ్రామపంచాయతీ భవనానికి , అంగన్వాడి నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## అత్యాశ వద్దు, అప్రమత్తంగా ఉండాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 13 మేజర్ న్యూస్ సూర్య:అత్యాశ, అవగాహన లేకపోవడమే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగిఉండటం అవసరమని ఆదివారం ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు డిజిటల్ అరెస్ట్ అనగానే భయపడొద్దని, నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్ళవద్దని ఎస్పీ హెచ్చరించారు. అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు నకిలీ పీఎం కిసాన్, ఎస్ బిఐ రివార్డ్ అనే ఏపీకే ఫైల్స్ వాట్సాప్ టెలిగ్రామ్ సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారని, పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్స్టాల్ చేశారంటే మీ ఫోన్ హ్యాక్ అయి వినియోగదారుడి ఫోన్ లోని ఓటిపిలు, బ్యాంక్ వివరాలు వ్యక్తిగత వివరాలు చోరికి గురై సైబర్ నేరగాళ్ల అధీనంలోకి వెళతాయని, ఆపై బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్ ను అతని ఫోన్ లో ఉన్న కాంటాకట్స్ లకు ఆటోమేటిక్ గా పంపిస్తుందనీ, ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు, డేటా చోరికి గురవుతారని, ఇలాంటి నకిలీ ఫైల్స్ మోసాల బారిన పడకుండ ఉండాలంటే ప్రజలు వాట్సాప్ లో అనుమానస్పద లింక్ లను క్లిక్ చెయ్యొద్దని అన్నారు. ఇలాంటి లింకులు వచ్చినప్పుడు వాటిని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటిపిలు ఎవరితోనూ షేర్ చేయకుండా ఉండాలని తెలిపారు. ఇలాంటి సమాచారం ప్రభుత్వ సంస్థలు అడగవని, ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు.

# తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ కసి.. కేంద్రంపై సీపీఐ గుస్సా

**ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కేంద్రం**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

**రేగొండలో ఘనంగా సీపీఐ భూపాలపల్లి జిల్లా మహాసభలు ప్రారంభం**




రేగొండ, జూలై 13, మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతోందని, రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. రేగొండలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ప్రారంభమైన సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐదవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అధికార, విపక్షాలు పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నాయి. మేము కమ్యూనిస్టులుగా బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ప్రజల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రతినిధుల సభకు కొరిమి సుగుణ, సొత్కు ప్రవీణ్, క్యాతరాజు సతీష్ల అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ జిల్లా నివేదికను



ప్రవేశపెట్టారు. ఈ సభలో మామిడాల సమ్మిరెడ్డి, పైళ్ల క్రాంతికుమార్, పెరుమాండ్ల రాజయ్య, కుడుదల వెంకటేష్, రామ్ చందర్, సుధాకర్ రెడ్డి, గుంటి చంద్రమౌళి, మండల కార్యదర్శి పెంట రవి, నూకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**ఆయన ప్రసంగంలోని కీలకాంశాలు :**

- బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారు
- రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, ప్రాజెక్టులు ఇంకా కొలిక్కి రాలేదు
- నిత్యావసర ధరలు పెరిగినా కేంద్రం మౌనంగా ఉంది
- బ్లాక్ మార్కెట్ కు మద్దతుగా వ్యవహరిస్తోంది కేంద్రం
- మత విద్వేషాలను రెచ్చగొడుతోంది బీజేపీ
- సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను సంస్థలను దుర్వినియోగం చేస్తోంది
- గవర్నర్ వ్యవస్థను రాజకీయం చేయడం సుప్రీంకోర్టే తప్పుపట్టింది
- ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన కేంద్రం





# కంటైనర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**కొడిశాల వైద్యాధికారి పవన్ కుమార్**



తాడ్వాయి జూలై 13మేజర్ న్యూస్ సూర్య : కంటైనర్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని కొడిశాల వైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు.మండలంలోని కోడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మారుమూల ప్రాంతమైన పోచాపూర్ గ్రామం లో మంత్రి సీతక్క, చోరవతో మారుమూల గ్రామాలలోని గిరిజన ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలనే దృక్పథంతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,అప్పటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్అప్పయ్య ప్రత్యేక చోరువతో కంటైనర్ వైద్య సదుపాయంలోని భాగంగా, అదనపు ఆరోగ్య- ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని సంవత్సరం అయిన సందర్భంగా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని అన్నారు.ఈ కంటైనర్ వైద్య సదుపాయము అనేది రాష్ట్రంలో ప్రధమంగా ఇక్కడే ఏర్పాటు అయిందని ఒక్క సంవ త్సరం కాలం అయిన సందర్భంగా,ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహి చమని పోచాపూర్ కంటైనర్ అదనపు ఉపకేంద్రం ద్వారా 2984 మందికి వైద్య సేవలు అందించామని దీనిలో 457 మందికి జ్వర పీడితులు వీరందరికి ఆర్డిటి రక్త పరీక్షలు నిర్వహించగా 8 మలేరియా పాజిటివ్ కేసులను గుర్తించామని వారందరికీ చికిత్సను అందజేసి నయం చేశామని దానితోపాటు 12 గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఏడుగురు పాలు ఇచ్చి తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి పిల్లలకు వ్యాధి నిరోధకట్టికాలు ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాలు,ఫార్మసీ ఆఫీసర్ వెంకట్, ఆరోగ్య కార్యకర్త సీతారామరాజు, ఏఎన్ఎం కృష్ణవేణి,ఆశా కార్యకర్తలు సులోచన,పుష్పలత, శ్యామల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ పెట్టాలి

### కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి

### ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు సక్సెస్

### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు







హనుమకొండ , జూలై 13, మేజర్ న్యూస్ సూర్య : కాలంతో పోటీపడుతూ, నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తలు సేకరించి సమాజానికి అందించే జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై పై కూడా శ్రద్ధపెట్టాలని కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులు, డాక్టర్లు, పోలీసులు సమాజానికి దిక్సూచి అని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఆదివారం ప్రెస్ క్లబ్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం, జర్నలిస్టులకు ఉచిత పరీక్షలు, వైద్యం అందించటం, మందులుసైతం ఉచితంగా ఇవ్వటం అభినందనీయమని అన్నారు. ఏకశిలా హాస్పిటల్స్ ఛైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డి మాట్లాడు తూ వైద్యులు సేవాభావంతో పనిచేస్తారని, వారిని జర్నలిస్టులు పాజిటివ్ కోణంలో చూడాలని సూచించారు. జర్నలిస్టులకు తాను అన్నివిధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, వైద్య సిబ్బందిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం, వివిధ యూనియన్ల బాధ్యులు సత్కరించారు. వైద్య పరీక్షల కోసం ఈసీజీ, టూడీ ఈకో మెషిన్లు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని సమకూర్చిన ఏకశిలా హాస్పిటల్స్ ఛైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డికి జర్నలిస్టులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ పెక్టర్ మచ్చ శివకుమార్, సుబేదారి ఇన్స్ పెక్టర్ రంజిత్ లతో పాట్లు డాక్టర్లు, వైద్య సిబ్బందికి శాలువాలతో సత్కరించి, ప్రెస్ క్లబ్ చిత్రంతో కూడిన మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం,కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్,పొడిచెట్టి విష్ణువర్ధన్, వలిశెట్టి సుధాకర్, ఈసీ మెంబర్లు జనగాని ఆంజనేయులు, ఎండీ నయీం పాషా, కందుకూరి సంజీవ్,వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు,తోట సుధాకర్, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, వర్ధెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, చెరుకు వేణుప్రసాద్, నాగరాజు, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, టీవీ రాజు, కుమారస్వామి, కృష్ణకుమార్ రెడ్డి, కిరణ్, సాంబశివరావు, శోభన్, శర్మ, రమేశ్ బాబు, సుధాకర్, మున్నా, తిరుమల్, బుచ్చిరెడ్డి, సాల్మన్, సాయిరెడ్డి, శ్రీనివాస్, ఆర్వీ ప్రసాద్, రవి, రజాక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 9:30 గంటలకు వైద్యులు, జర్నలిస్టులతో కలసి వైద్యశిబిరాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు.ఉదయం ప్రారంభమైన హెల్త్ క్యాంపు మధ్యాహ్నం వరకు కిటికిటలాడింది. శనివారం రక్త పరీక్షలు చేసుకున్న జర్నలిస్టులతో పాటుగా సాదారణ చెకప్ లకోసం పలువురు జర్నలిస్టులు హాజరయ్యారు.

### రక్త పరీక్షల రిపోర్ట్ ల ఆధారంగా ఈసీజీ, టూడీ ఈకో పరీక్షలు నిర్వహించారు

వాటి ఆధారంగా కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ వివేక్, డాక్టర్ లావణ్య, న్యూరో వైద్యులు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శ్రీచరణ్, ఫిజీషియన్లు డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ మహేష్ లు పాల్గొని వైద్య సేవలందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న జర్నలిస్టులకు మందులు రాసి, తగు సూచనలు చేశారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా జర్నలిస్టులకు ఉచితంగా మందులు అందజేశారు.

# ఏఐఎస్ఎఫ్ నిరసన

### దాడికి యత్నించిన దుండగులను అరెస్ట్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి డిమాండ్

హనుమకొండ, జూలై 13, మేజర్ న్యూస్ సూర్య: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహమం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకుల పై బీజేవైఎం దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూనాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన సమితి కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్,అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన సమితి కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మా ర్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని, ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని,తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భానుప్రసాద్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, సునీల్ రాజు, సురేష్ నాయక్, విహాన్, సృజన్, భాను, అచ్యుత్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.








# కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టిపిసిసి అధ్యక్షులు

కాళేశ్వరం జులై 13 మేజర్ న్యూస్ సూర్య: దక్షిణా కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా ఆదివారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సూపరిడెంటెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్ స్వామి వారి శేష వస్త్రములు అందజేయగా అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానార్చకులు నగేష్ శర్మ, వేద పండితులు పాల్గొన్నారు.



## భద్రాద్రిలో గోటి కోటి తలంబ్రాల విత్తనాలకు ప్రత్యేక పూజలు



గణపురం రూరల్ జూలై 13 మేజర్ న్యూస్ సూర్య: భద్రాచల సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం తెలిసిం దే. 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియో గించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీరామదాసు భక్త మండలి వారు ఆదివారం వేదబ్రాహ్మణుల మంత్రో చ్ఛారణల మధ్య ధాన్యానికి పూజలు నిర్వహించి కార్యక్రమానికి అంకురా ర్పణ చేశారు.ఈ ధాన్యాన్ని రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన ధాన్యాన్ని భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తారు ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల పంచాయతీ స్థలం ఆక్రమణ ?



వాజేడు జూలై 13 మేజర్ న్యూస్ సూర్య ములుగు జిల్లా వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని బహిరంగంగానే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాకుండా ఆ ప్రాంతంలో చెత్తాచెదారంతో దుర్గంధంతో ఉండడంతో వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వెంటనే అధికారులు స్పందించి ఆక్రమణదారులపై దానికి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇన్ని రోజులు గడుస్తున్న ఆక్రమించిన ఆక్రమణదారులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో కొన్ని సందేహాలు వెలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పర్యావరణ నాయకత్వం, విద్యార్థుల భాగస్వామ్యంలో

# ముందంజ వేస్తున్న జనగామ జిల్లా



జనగామ సూర్య ప్రతినిధి, జూలై13, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని అతి చిన్న మరియు తక్కువ అటవీ ప్రాంతం కలిగిన జిల్లాల్లో ఒకటైన జనగామ జిల్లా ఉత్తమ నాయకత్వం , సామూహిక శ్రమతో గొప్ప మార్పులకు నాంది చెబుతోంది. జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ బాషా షేక్ శ్రద్ధభరిత, దృఢమైన నాయకత్వంలో జిల్లా స్థిరమైన అభివృద్ధి దిశగా క్రమంగా ముందుకు సాగుతోంది. నాయకుడు మాటల్లో కాదు, చర్యల ద్వారా ముందుంటాడు అనే భావాన్ని నమ్ముతూ, భౌగోళిక పరిమితులు, వనరుల కొరత ఉన్నా, జిల్లా అభివృద్ధికి దారితీసే పర్యావరణ, నీటి సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. మన జిల్లా - మన నీరు కార్యక్రమం లో భాగంగా భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా ఇంకుడుగుంటలు నిర్మించబడుతున్నాయి. అదే సమయంలో, వనమహోత్సవం కార్యక్రమం కింద వేలాది మొక్కలు నాటుతూ, విద్యార్థులు, సిబ్బంది, ప్రజలను పర్యావరణ పరిరక్షణ పట్ల చురుకుగా పాల్గొనేలా ప్రేరేపిస్తున్నారు. ఈ సుస్థిరమైన చర్యల ఫలితంగా, జనగామ జిల్లాకు ఎన్ఎస్పిసి 2025 లో మరింత ఉత్సాహంగా పాల్గొనడానికి అరుదైన అవకాశం లభించింది.






పర్యావరణం పట్ల బాధ్యత గల యువ మేధావులను తయారు చేయడంలో జిల్లా పాత్ర విశేషంగా పెరుగుతోంది. ఇక, ప్రజారోగ్యం, పరిశుభ్రత అనే మూడవ కీలక అంశం పట్ల కూడా ప్రజల్లో అవగాహన పెంపొందించడం కొరకు ఎన్ సి పి సి పోటీల్లో పాల్గొనేలా చేయడం ద్వారా విద్యాలయాలు, వసతి ప్రాంతాల్లో హైజీన్, వెస్టు మేనేజ్మెంట్, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యపరుస్తూ, కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. చిన్న వయసు కలిగిన ఈ జిల్లా, ఆచరణలో పెద్ద మార్పుకు నాంది చెబుతోంది. పరిసరాల పరిరక్షణ, సౌహార్ధత, నాయకత్వం కలగలిసి రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, దేశవ్యాప్తంగా జనగామ జిల్లా ఒక విశిష్ట స్థానాన్ని సాధించడానికి కృషి చేస్తోంది. ప్రస్తుతం, తెలంగాణ రాష్ట్రం ఎన్ఎస్పిసి లో ఉత్సాహంగా పాల్గొంటున్న రాష్ట్రాల్లో దేశంలో రెండవ స్థానం లో ఉండగా. రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా నిన్నటివరకు నాల్గవ స్థానం లో నుండి ఈ రోజు మూడవ స్థానం లోకి వచ్చింది. మనందరం కలిసి,దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తే, ఆగస్టు 21వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పోటీల్లో మొదటి స్థానాన్ని సాధించడం అసాధ్యమేమీ కాదు.






# డబ్బు కోసం మైనర్ బాలుడి కిడ్నాప్




## చేధించిన హన్మకొండ పోలీసులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 13, మేజర్ న్యూస్ సూర్య: డబ్బు కోసం మైనర్ బాలుని కిడ్నాప్ కు పాల్పడిన నలుగురు సభ్యుల ముఠాలోని ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు నిందితులను హన్మకొండ పోలీసులు ఆదివారం అరెస్టు చేసి వీరి చెర నుండి బాలుడిని సురక్షితంగా రక్షించారు. వీరిలో మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుండి పోలీసులు ఒక ఆటోను, ఒక కత్తి రెండు పెట్రోల్ బాటిళ్లు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పూరి పద్మ ఏనుగులగడ్డ, హన్మకొండ, ప్రస్తుతం ఎల్లంతకుంట గ్రామం మండలం, కరీంనగర్ జిల్లా,పూరి రాజు నరేష్ ఏనుగులగడ్డ, హన్మకొండ, ప్రస్తుతం చింతిరాల్య కాలనీ, అశ్వాపురం గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని,జెట్టి జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన వారీగా పోలీసులు గుర్తించగా మరో నిండుతుడు శ్రీకాంత్ ప్రస్తుతం పరారీ లో ఉన్నాడు. అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ నరసింహారావు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ప్రధాన నిందితురాలైన పూరి పద్మ హనుమకొండలో స్థానికంగా నివాసం ఉంటూ బ్రాహ్మణవాడలోని క్యాటరింగ్ నిర్వహించే రమణ అనే వ్యక్తి వద్ద రోజువారి కూలిగా పనిచేసినట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలు పాటు నిందితురాలు రమణ వద్ద పనిచేయగా వీరి ఇరువురి మధ్య ఆర్థికపరమైన గొడవలు కారణంగా నిందితురాలు తిరిగి తన స్వగ్రామానికి వెళ్ళిపోయింది. రమణ నుండి నిందితురాలికి డబ్బులు రావాల్సి ఉందని, తన డబ్బులు తనకు తిరిగి రావాలంటే రమణ వద్ద ఉండే అతని దగ్గర బంధువు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేయడం ద్వారా తన డబ్బులు తిరిగి వస్తాయని భావించి తన కుమారులైన రాజు,శ్రీకాంత్ల తో పాటు మరో నిందితురాలు జ్యోతి కి వివరించినట్లు తెలిపారు. నలుగురు నిందితులు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు పథకం వేసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల నాలుగవ తారీఖున మైనర్ బాలుడు ద్విచక్ర వాహనంపై బయటకి వచ్చిన క్రమంలో ఈ ముఠా సభ్యులు మైనర్ బాలుడుని నయీమ్ నగర్ ప్రాంతంలో బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని ములుగు మార్గం మీదుగా అశ్వాపురం కి చేరుకున్న నిందితులు కిడ్నాప్ గురైన బాలుడితో అతని తల్లికి ఫోన్ చేయించినట్లు పేర్కొన్నారు. బాలుడి వరసకు మామ అయిన రమణ నుండి 12 లక్షల రూపాయలు ఇస్తే బాలుడుని విడుదల చేస్తామని బాలుడి ద్వారా రమణ తోపాటు బాలుడు తల్లిని బెదిరించినట్లు తెలిపారు. బాలుడ్ని కిడ్నాప్ చేసిన ఈ ముఠా సభ్యులు బాలుడితో కలిసి అశ్వారావుపేట కొత్తగూడెం, కర్కగూడెం తో పాటు మంగపేట ప్రాంతాల్లోని పరిచయస్తుల ఇండ్లలో బాలుని రహస్యంగా ఉంచారు. ఇదే సమయంలో నిందితులు తమ వద్ద ఉన్న కర్రలతో మైనర్ బాలుడిని కొడుతూ పెట్రోల్ పోసి చంపుతామని కత్తితో బెదిరించడం జరిగిందన్నారు. ఇలా చేస్తున్నా కూడా కిడ్నాప్ కి గురైన బాదితుడి కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో డబ్బులు ఇవ్వవలసిన రమణని కూడా కిడ్నాప్ చేస్తే తమ డబ్బులు తిరిగి వస్తాయని అనుకున్న నిందితులు ఆదివారం ఉదయం ములుగు రోడ్డు మీదుగా అవుటర్ రింగ్ రోడ్డు లో ఆటోలో ప్రయాణిస్తుండగా, అదే సమయంలో హన్మకొండ పోలీసులు యాదవనగర్ పెట్రోల్ పుంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చూసి భయపడిన నిందితులు ఆటోని వదిలి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు, పద్మ, జ్యోతి, రాజులను పట్టుకోగా మరో నిందితుడు శ్రీకాంత్ అక్కడి నుంచి తప్పించుకొని పారి పోయినట్లు తెలిపారు. పట్టుబడిన ముగ్గురు నిందితులను పోలీసులను అదుపులో తీసుకొని విచారించగా మైనర్ బాలుడుని కిడ్నాప్ చేసినట్లుగా నిందితులు అంగీకరించారు. దీనితో హనుమకొండ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని, మైనర్ బాలుడిని రక్షించి అతని తల్లికి అప్పగించడం జరిగిందని ఏసీపి వెల్లడించారు. నిందితులని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్, ఎస్ఐ కిషోర్, ఏ ఏవో సల్మాన్ పాషా, కానిస్టేబుల్ వి. అశోక్, డి. కరుణాకర్, బి .సతీష్, వినూష, కారుణ్య, రవి మరియు యుగేందర్ లను ఏసిపి అభినందించారు.

# తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి

నల్లబెల్లి, జూలై 13, మేజర్ న్యూస్ సూర్య: బీసీల రిజర్వేషన్ల అంశాలపై సానుకూలంగా ఎవరు స్పందించిన బీసీలకు మద్దతుగా ఉద్యమాలు చేసిన ఆహ్వానిస్తామని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. ఆదివారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన కుమారస్వామి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై కవిత గ్రూపు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.10 సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కల్వకుంట్ల కవిత ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ బీసీలకు వారి వాటా ప్రకారం పార్టీలో కానీ స్థానిక సంస్థలలో కానీ చట్టసభలలో కానీ విద్య, ఉద్యోగ అవకాశాలలో కానీ రిజర్వేషన్లు ఇవ్వాలని కల్వకుంట్ల కవిత ఏనాడు పార్లమెంటులో కానీ పార్టీ వేదికలలో కానీ మాట్లాడలేదన్నారు. బీసీల తరపున పోరాడుతున్న తీన్మార్ మల్లన్న కవితపై ఏమైనా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా కవిత భావించి ఉంటే ఆ వాక్యాలను ఖండిస్తూ బీసీల తరపున తాను చేస్తున్న ఉద్యమాన్ని శంకించవలసిన అవసరం లేదని వివరణ అడిగి ఉంటే బాగుండేది అలా కాకుండా బీసీల అభివృద్ధి కోసమే నిజంగా ఉద్యమిస్తున్నట్టుగా కల్వకుంట్ల కవిత భావిస్తే



బీసీల కోసం ఉద్యమిస్తున్న తీన్మార్ మల్లన్న మీద దాడి చేయవలసింది కాదన్నారు. తీన్మార్ మల్లన్న ఆఫీస్ పైన దాడి చేసి మల్లన్న ను గాయపరిచి గన్మెన్ దగ్గర ఉన్న గన్ ను లాక్కోవడం ఏ మాత్రం సహించరానిది కాదన్నారు. ఇప్పుడిప్పుడే ఏకమవుతున్న బీసీల ఉద్యమాన్ని తప్పుదారి పట్టించే చర్యలకు పాల్పడవద్దని కవితను డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావతం కాకుండా ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నల్లబెల్లి గ్రామ కన్వీనర్ సామాల దేవేందర్ , కో కన్వీనర్ కోల లింగయ్య ,మేడిపల్లి రాజు పాల్గొన్నారు



## గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వారోత్సవాలలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ, జూలై 13, మేజర్ న్యూస్ సూర్య: గాంధీ భవన్ వేదికగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాలు, సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైన సందర్భంగా మహబూబాబాద్ ఎంపి పోరిక బాలరాం నా



యక్ తో ఇనగాల కలిసి ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను స్మరించుకున్నారు. సదస్సులో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ , కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి , మహబూబాబాద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



హసన్పర్తి, జులై 13, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి (199697) బ్యాచ్ విద్యార్థి పోరండ్ల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. తోటి మిత్రుడి అతని మరణాన్ని జీర్ణించు కోలేక వారి కుటుంబానికి అండగా ఉండాలని పదవ తరగతి( 199697) బ్యాచ్ కు చెందిన తోటి విద్యార్థులు అందరూ వెంటనే స్పందించి 64,000 రూపాయలు సేకరించి వారి కొడుకు పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆదివారం వారి గృహానికి వెళ్లి వాళ్ల కుటుంబ సభ్యులకు చెక్ బాండ్ అందించి మానవత్వం చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు ఇమ్మడి రాజేందర్, చాతల్ల వేణుగోపాల్ ,పెద్దమ్మ శ్రీనివాస్, ముప్పు అశోక్, సంపత్ కుమార్, పురుషోత్తమ రెడ్డి, కనక స్వామి, వంగ శ్రీనివాస్, రజనీకాంత్, యుగంధర్, శీలం వంశీ, కుమారస్వామి, బతుకయ్య తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించిన ఎమ్మెల్యే

చిట్యాల, జులై 13 మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరతగతిన ముగ్గులు పోసుకొని పనులను ప్రారంభించి పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జి రవి, ప్రధాన కార్యదర్శి గోలకొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, నాయకులు కొత్తపల్లి రాము, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు, బాలుగ నీలేష్, జన్నె ఓదెలు, కొర్రి అశోక్, గద్దల భద్రయ్య, తిరుపతి, రాజు, సాంబయ్య, రాజేశ్వరి రజిత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు




## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ 13 జూలై 2025: యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూరియా నిల్వలు, సరఫరా, రైతులకు అందుబాటు వంటి అంశాలపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులకు అవసరమైన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా యూరియా నిల్వలు డిమాండ్ సరఫరా వివరాలను సమగ్రంగా విశ్లేషించి సమయానికి ఎరువులు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ అంశం లో వ్యవసాయ శాఖ అధికారులు ముందుండి పని చేయాలన్నారు. రైతులు ఎరువుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపాస్ విధానం ద్వారానే యూరియా సరఫరా చేయాలన్నారు. యూరియా సరఫరా నివేదిక ప్రతిరోజు సమర్పించాలని పేర్కొన్నారు. యూరియా సరఫరా సజావుగా జరుగుటకు గ్రామాల వారిగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రైతులను రద్దీ తగ్గించుటకు ముందుగానే టోకెన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

సంబంధిత అధికారులు తరచుగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి ఇన్చార్జ్, జిల్లా ఉద్యానవనాధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ఉద్యానవనాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షా ఎక్కడ? రైల్వే ఫ్లైఓవర్ ను కూల్చుతా అంటిరి

**జూన్ నెల ఇంకా ఐపోలేదా ?**

**ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

**బండి సంజయ్ నిర్లక్ష్యం వల్లే రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం అవుతుంది**

**కేంద్ర మంత్రి పదవికి బండి రాజీనామా చేయాలని డిమాండ్**

**తౌటం ఝాన్సీ రాణి రవీందర్**

కమలాపూర్ జూలై 13 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి ఆరు సంవత్సరాలు గడిచిన నిర్మాణం ఇంకా పూర్తి చేయలేదని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా కేంద్రమంత్రిగా బండి సంజయ్ ఏం చేస్తున్నాడని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రశ్నించారు. ఆదివారం ఉప్పల్ లోని రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో







ఉన్న భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ ఒక్క రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేయడానికి ఎందుకు అలసత్వం వహిస్తున్నారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఫోటో ల ఫోజుల కోసమే బీజేపీ నాయకులు ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారని,ప్రజలను తప్పు దోవ పట్టించడానికే బీజేపీ ప్రయత్నం చేస్తోంది తప్ప పనులు చేయడం లేదు అన్నారు. జూన్ నెల వరకే అధికారులకు సమయం ఇచ్చి ఆ తరువాత నిర్మాణం పూర్తి కాకపోతే బుల్డోజర్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూల్చివేస్తామని చెప్పిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి జులై నెల వచ్చిన ఇటు వైపు తొంగి చూడటం లేదని నిర్మాణాన్ని కూల్చివేస్తారా? పూర్తి చేస్తారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగైదు ట్రైన్లు పాస్ అయితే తప్ప గేటు తీసే పరిస్థితి లేదని ప్రయాణికులు గంటల తరబడి గేట్ దగ్గర వేచి చూడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఉద్యోగులు సకాలంలో వారు పనిచేసే ప్రాంతానికి చేరుకోలేక అధికారులతో తిట్లు తినాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బ్రిడ్జి నిర్మాణం కాక ప్రయాణికులు గంటల తరబడి గేటు వద్ద వేచి చూసి నరకం అనుభవిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి ఉప్పల్ వస్తుందని బండి సంజయ్ కి గుర్తుందో లేదో అని అనుమానం కలుగుతుందన్నారు. తక్షణమే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండేద్దుల నాగరాజు, మారేపల్లి మహేష్, విష్ణు దాసు వంశీధర్ రావు, గూడెపు మొగిలయ్య, గణేష్, సత్యపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు - 2025 కు నామినేషన్లు ప్రారంభం...



మహబూబాబాద్ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)ఉపాధ్యాయుల కృషిని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అందజేయబడే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు – 2025 కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నామినేషన్ల రిజిస్ట్రేషన్ల చివరి తేదీ 17 జూలై 2025 కాగా దరఖాస్తుల చివరి తేదీ 20 జూలై 2025 అని తెలిపారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు [https://nationalawardstoteachers.education.gov.in](https://nationalawardstoteachers.education.gov.in) లింక్ లో చూడవచ్చు.అవార్డులు దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారి సేవలను గౌరవించడమే కాకుండా, గురువుల దినోత్సవం సెప్టెంబర్ 5 న ప్రముఖంగా రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతులు అందజేయబడనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారి నామినేషన్లు స్వయంగా దాఖలు చేసే విధంగా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం పనిచేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎంపిక అవ్వడానికి నామినేషన్లను పంపవలసిందిగా కోరారు. ఏమైనా అనివార్య కారణాలవల్ల ఉత్తమ ఉపాధ్యాయులు సాంకేతిక సమస్యల వల్ల లేదా తెలియక దరఖాస్తు చేయకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించి, వారి నామినేషన్ల ప్రక్రియను సులభతరం చేయడంలో సహాయం చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.ఈ పురస్కారం, ఉపాధ్యాయుల కృషిని మాత్రమే గౌరవించడమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచే ఉత్తమ ఉపాధ్యాయులను ప్రేరేపిస్తుందన్నారు.ముఖ్య సమాచారం కోసం 03 జూలై 2025న విడుదలైన అధికారిక సర్క్యులర్‌ను చూడగలన్నారు. జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు అధిక సంఖ్యలో నామినేషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయలని కోరారు.

## పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా దొంత నరేష్...





మహబూబాబాద్ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ లోని పద్మశాలి భవన్ లో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ పరిశీలకులు యానాలా అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా దొంత నరేష్ ని, ప్రధాన కార్యదర్శి గా గరిపెల్లి నవీన్ ని లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు, రాష్ట్ర మాజీ నాయకులు సుతరపు వెంకట నారాయణ, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిది ప్రేమ్ చంద్ వ్యాస్, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ మహిళా అధ్యక్షులు భూక్య సునీత మంగీలాల్, మహబూబాబాద్ తెలుగుదేశం సీనియర్ నాయకులు సంపతీ బీష్మ, కట్ల వెంకన్న, మాలిని రంగా రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, వంకాయలపాటి రామారావు, సింగం వెంకన్న, రాంమూర్తి, ఎల్లయ్య, బాబురావు.తల్లాడ శ్రీను, కిషోర్. తదితరులు పాల్గొనీ, ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి పేదవాడికి భరోసా కాంగ్రెస్ పార్టీ...



## ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లు జారీ చేసేది కాంగ్రెస్ పార్టీ...

మహబూబాబాద్ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ పట్టణంలోని సుందరయ్య నగర్ మున్సిపాలిటీ పరిది లో జరిగిన కార్యక్రమం లో ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు జారీ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,స్థానిక పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్,ట్రైకా చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరంవెంకట్ నాయక్ మాట్లాడుతూ రేషన్ పథకంలో తుంగతుర్తి నియోజవర్గంలో జరిగే కార్యక్రమంలో రేపు 3.58 లక్షల కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేయానున్నారని, రేషన్ పథకంలో మరో మైలురాయికి చేరిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారాని జులై 14 న కొత్తగా 3,58,187 రేషన్ కార్డులు జారీ చేయనున్నామని వెల్లడించారు. దీంతో మొత్తంగా ఇప్పటివరకు 15.53 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, పండించిన వరి పంటకు 500 రూపాయలు బోనస్, భద్రాచలం రాములవారికి అభివృద్ధికి 34 కోట్లు, ఎస్సీ వర్గీకరణ, తెలంగాణలో కుల గణన, ఒక్కో నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం, ప్రతి పేదవాడికి సన్నబియ్యం, భూభారతి అమలు, బీసీలకు 42%స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పోతూ రాజు, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయ లక్ష్మి, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముంజాల రాజేందర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెన్నా సీతారాములు , ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజవాత్ శంకర్ నాయక్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్.కె యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె గఫూర్, జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు కొత్త యుగంధర్ రెడ్డి,అల్లి దుర్గేష్, బోడ రాము, బోడ సుందర్, ఆంగ్లి, దేవి,రాధా, హమ్మి, క్రాంతి,కమ్లి,సుక్కి, మంగ్లీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించాలి

## - స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా కోఆర్డినేటర్ పి శ్రావణ్

మరిపెడ,జూలై 13,మేజర్ న్యూస్(సూర్య):ఇండ్లలో ఇనిస్టిట్యూట్లో పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరు వాష్ రూమ్ శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని,స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా కోఆర్డినేటర్ పీ.శ్రావణ్ అన్నారు.ఆదివారం మండలంలోని వీరారం, పురుషోత్తమయగూడెం గ్రామపంచాయతీలలో స్వచ్ఛభారత్ 2025 మిషన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.తడిచెత్త, పొడిచెత్త సేకరించాలన్నారు. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఇప్పటికే వివిధ గ్రామపంచాయతీ ప్రజలకు ఇంటికి రెండు డబ్బాలు ఇవ్వడం జరిగిందన్నారు. దానిని తప్పనిసరిగా సద్వినియోగపరచుకోవాలన్నారు .మరుగుదొడ్లను,సైడ్ కాలువలు,కమ్యూనిటీ హాల్, హెల్త్ సెంటర్లను, ఇన్స్టిట్యూట్లలను బృందం సభ్యులు పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్వెస్ట్ గేజ్ రవిచంద్ర పటేల్,ఎంపీఓడీ సోమ్లానాయక్, పంచాయతీ కార్యదర్శులు,సురేష్, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు



# సోమయ్య కుటుంబాన్ని పరామర్శించిన అజయ్ సారధి...



మహబూబాబాద్ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ని 22 వ వార్డు కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీ వాస్తవ్యుడు యర్రంశెట్టి సోమయ్య ఆదివారం అనారోగ్యం తో మరణించగా సి పి ఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, మేక వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కాశబోయిన యాదయ్య చిత్రపటానికి నివాళులు కుటుంబానికి పరామర్శ





## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్, కోటేష్ తండ్రి కాశబోయిన యాదయ్య (70) అనారోగ్య కారణంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నరసింహులు బీఆర్ఎస్ కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ మాజీ ఎంపిటిసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి వంగ అర్జున్ సులుగూరి మహేష్ కత్తుల సుధాకర్ ఉడుత రాజ్ కుమార్ పాముకుంట్ల శ్రీనివాస్ జిట్ట కొమురయ్య మునగాల లక్ష్మీనారాయణ దోంతిక మహేష్ పంతం సోమయ్య కాశబోయిన మల్లేష్ ఉత్తేపు సాయిలు భాషిపాక అంజయ్య కోల యాదయ్య భాషిపాక రాములు పడమటింటి చిన్న బిక్షపతి కాశబోయిన శ్రీను కాశబోయిన నగేష్ మేడబోయిన బిక్షపతి నరసయ్య రేషపల్లి కృష్ణమూర్తి పైండ్ల అంజయ్య ఖమ్మంపాటి అశోక్ అనిల్ పైన్ల బాలనర్సు వంగూరి వెంకన్న మాసంపెల్లి మల్లాజీ పెద్ది సత్యనారాయణ దరగాని రాములు ఎలుకపెల్లి ఐలయ్య దరగాని కృష్ణ పడమటింటి బాల్ నర్స్ పడకండి శ్రీకాంత్ మహేష్ బిఆర్ఎస్ గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదం దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో గల బ్రిడ్జి సమీపంలో జనగామ - సూర్యపేట జాతీయ ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట రమేష్ (25) తండ్రి పేరు బట్ట ముత్తయ్య అను వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మొండ్రాయి నుండి గొల్లపల్లికి వస్తున్న మార్గం మధ్యలో అనగా గొల్లపల్లి బ్రిడ్జి దాటాక రహదారిపై ఒక ట్రాక్టర్ ట్రాలీలో మట్టిని నింపి ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై ఆపడంతో ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ ఫోకస్ తన కళ్లపై పడడంతో రోడ్డుపై నిలిపిన ట్రాక్టర్ ర్యాలీ కనిపించకపోవడంతో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనదారుడు ట్రాక్టర్ ట్రాలీకి ఢీ కొట్టుకోగా ఈ ప్రమాదంలో అతనికి ముఖం భాగంలో శరీర భాగాల్లోని ఇతర చోట్ల తీవ్ర గాయాలైనాయి. వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం స్థానికుల సహాయంతో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఆషాడ మాసం బోనాలు అమ్మవారికి మొక్కులు



కన్నాయిగూడెం, జులై 13(మేజర్ న్యూస్ సూర్య)కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామంలో ఆషాడ మాస బోనాలు ఘనంగా ఎంతో భక్తి శ్రద్ధల తో ఊరు వాడ పిల్లా పెద్దలు అంతా కలిసి డప్పు చప్పుళ్ళ నడుమ అమ్మవార్ల ను వేడుకుంటూ పాడి పంట పిల్లా జల్లా అందరు కూడా సుఖ శాంతుల తో ఆరోగ్యాలతోఉండాలని మొక్కులు చెల్లించడం జరిగింది.

## బాధిత కుటుంబానికి పొగుల సారంగపాణి పరామర్శ...

స్టేషన్ ఘనపూర్, జులై 13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని చాగల్లు గ్రామంలో విజ్జగిరి వెంకయ్య భార్య విజ్జగిరి రామక్క అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం జనగాం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,సర్పంచులు ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణిమృతురాలి నివాలులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి,బి. యాదగిరి,కె. వెంకటనర్సు,చేపూరి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన పద్మశ్రీ గడ్డం సమ్మయ్య



దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయమై హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రముఖ చిందు యక్షగాన కళాకారులు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య. పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో యధావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. గడ్డం సమ్మయ్యతో పాటుగా పరామర్శించిన వారిలో వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మరిపెడలో సిఐటియు జిల్లా మహాసభలు

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న



మరిపెడ,జూలై 13,మేజర్ న్యూస్(సూర్య):కార్మిక పోరాటాలకు కేంద్రమైన మరిపెడలో సిఐటియు జిల్లా 4వ మహాసభలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న తెలిపారు.ఆదివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండా ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపారు.కార్మికుల హక్కుల పరిరక్షణ,లేబర్ కోడ్ ల రద్దు, ఉద్యోగ భద్రత,కనీస వేతనాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలు అక్టోబర్ నెలలో మరిపెడలో జరుగుతాయని కార్మిక వర్గం సహకరించి మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బెస్త సంపూర్ణ కే.ఉపేంద్ర జ్యోతి సునీత యాదగిరి పొడుగు గంటి వెంకన్న సీఐటీయూ మండల నాయకులు సురబోయిన బిక్షం,ముత్తయ్య,ఎం. ఎల్లయ్య,కొండ వెంకన్న, సుంకర వెంకన్న,సైదులు,శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# సత్యనారాయణపురం రామాలయంలో దొంగలు పడ్డారు.





## -కేసు నమోదు ఎస్ఐ తిరుపతి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 13.బయారం మండలంలోని సంతులాల్ పోడు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయంలో శనివారం అర్ధరాత్రి సుమారుగా 12.56 సమయంలో ఆలయంలో దొంగలు పడినట్లు గ్రామస్తులు,స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో హుండి ని,గడ్డ పలుగుతో పగుల గొట్టి దానిలో నగదును ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా ఆలయం పక్కనే నివాసం ఉండే స్థానికులకు దొంగలు వచ్చిన విషయం శబ్దాలు వినపడడంతో స్థానికులు బయటకు వచ్చి దొంగ వెంట పరిగెత్తడంతో దొంగ పారి పోయినట్లు వారు తెలిపారు.హుండిని ఆలయం కమిటీ నిర్వాహకులు పరిశీలించగా,దొంగ హుండీలో నగదు తస్కరణకు వీలు కాకపోవడంతో గడ్డ పలుగు వదిలి,పారిపోయినట్లు తెలిపారు.ఆలయంలో సిసి పుటేజీల ఆధారంగా దొంగలు ఎవరు అనేది విచారణ ఉంది.దీనిపై బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆలయ కమిటీ వారు పిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పీడిత ప్రజల పక్షపాతి ప్రతిఘటనోద్యమ కార్యకర్త కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం.




## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే, గోవర్ధన్.

కొత్తగూడ జూలై 13 (మేజర్ న్యూస్ (సూర్య)కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్,ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్,నాయకుల,అధ్యక్షతన సంతాప సభను నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సంతాప సభకు ముందు తన చిత్రపటానికి పువ్వులువేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ యుగేందర్ కు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.అనంతరం ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అంచి వేస్తున్న అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంత పోరాడుదామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొనిప్రసంగించారు.వీరితోపాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆషాడమాసం స్పెషల్..
### గొల్లపల్లిలో మహంకాళి మారమ్మ అమ్మవార్లకు
### బోనాలు చెల్లింపు



దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):ఆషాడమాసం పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మహంకాళి మారమ్మ తల్లులకు యాదవ కులస్తులు నజర్ బోనం బోనాలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రధాన వీధుల వెంబడి చేపట్టిన బోనాల ఊరేగింపు కనులవిందుగా జరిగింది. అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి మహంకాళి మారమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆషాడమాసంలో గ్రామంలోకి దుష్టశక్తులు రాకుండా అమ్మవార్ల దీవెనలు ఉండాలని గ్రామస్తులు వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల దూదిమెట్ల సోమలింగం యాదవ్ దూదిమెట్ల బయన్న యాదవ్ వర్రె కొమురయ్య యాదవ కులస్తులు మాజీ సర్పంచ్ కోనేటి సుభాషిని నర్సయ్య మాజీ ఉప సర్పంచి యాకన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీగల వెంకన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల సత్యనారాయణగ్రామ పెద్దలు తీగల ఐలయ్య తీగల రామచంద్రు జక్కి కొండయ్య కోనేటి సోమయ్య తీగల సోమయ్య తీగల లక్ష్మయ్య తీగల కొండయ్య కోనేటి వెంకన్న తీగల సుదర్శన్ కోనేటి వెంకన్న తీగల పరిషరాములు తీగల నాగార్జున పూజారులు పోతుగంటి సోమ రాములు సత్తెమ్మ వజ్రమ్మ జవ్వారపు వీరస్వామి బట్ట సైదులు బట్ట వేణు నూకల యాదగిరి బట్ట దుర్గయ్య గ్రామస్తులు మహిళలు యువత చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై
### దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం !
### తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో- కన్వీనర్
### కాసోజు బ్రహ్మాచారి



పాలకుర్తి జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ పై తెలంగాణ జాగృతి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ,తీన్మార్ మల్లన్న పై దాడి చేసి రక్తపాతాన్ని సృష్టించిన తెలంగాణ జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి ఈ దాడికి కారకురాలైన ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలి మరియు ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలి ! బీసీల గొంతుకై , బహుజన ఆశాదీపమై క్యూ న్యూస్ వేదికగా బీసీలకు బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ఎండగడుతున్న తీన్మార్ మల్లన్న సహించలేకనే తెలంగాణ జాగృతి నేత ఎమ్మెల్సీ కవిత దాడి చేయించిందని ఈ దాడిని అగ్రకులాలు బీసీలపై చేసిన దాడిగా గుర్తిస్తున్నామని వెంటనే ఎమ్మెల్సీ కవిత తీన్మార్ మల్లన్న గారికి క్షమాపణ చెప్పాలని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మాచారి డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తీన్మార్ మల్లన్న అణచివేస్తే బీసీ ఉద్యమం అణిగిపోతుందని ఆలోచించడం తెలివి తక్కువ తనం ఏది ఏమైనా బీసీల ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై ఈ విధంగా భౌతికంగా దాడి చేయడం హింసాత్మక చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం కాబట్టి ఎమ్మెల్సీ కవిత ను వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# గుర్తింపు పొందిన వ్యక్తి కామ్రేడ్ అంజన్న







### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ
### సభ్యులు సింగారపు రమేష్
### ఘనంగా కామ్రేడ్ అంజన్న సంస్మరణ సభ

దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల సిపిఐ(ఎం) సినియర్ నాయకుడు వడ్లకొండ చిన్న అంజన్న ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. గత వారం అనారోగ్యంతో అంజన్న మృతి చెందగా స్వగ్రామంమైన నీర్మాలలో మండల సిపిఐ(ఎం)పార్టీ కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంస్కరణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగారపు రమేష్ అంజన్న ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంజన్న ఆనాడు దోరలకు వ్యతిరేకంగా భూపోరాటలు నిర్వహించారని పోరాటంలో కుటుంబాన్ని సైతం ఇబ్బందులకు చేయగా చాల రోజులు కుటుంబానికి దూరం ఉండవల్సి వచ్చిందని అన్నారు. గ్రామంలో సైతం అన్నివర్గాలకు అండగా ఉంటు ఎన్నో సమస్యలపై పోరాటం చేసారు. సమస్య ఎక్కడ ఉన్న పేదల పక్షాన నిలబడి నియోజకవర్గ పరిధిలో తనకంటు ఒక గుర్తింపు పొందిన వ్యక్తి అని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన స్ఫూర్తితో పార్టీ నాయకులు ముందుగు సాగలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పల్లా బాలకృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చించు విజేందర్ జోగు ప్రకాష్ పోతుకునూరి ఉపేందర్ బూడిది గోపి గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటమల్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ సిపిఐ జిల్లా నాయకుడు సొప్పరి సోమయ్య మండల నాయకుల పయ్యావుల బిక్షపతి ఐలాపూర్ నరసమ్మ వడ్లకొండ సమ్మిరెడ్డి కాసర్ల మాధవరెడ్డి కాసర్ల యాదవ రెడ్డి సింగారపు అయోధ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉడత రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటి సంజీవరెడ్డి బక్క నాగరాజు కాడబోయిన మల్లేష్ చొప్పరి బాలస్వామి మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక వనభోజన కార్యక్రమాలు





### ఆర్యవైశ్య మండల, పట్టణ, మహిళ ,యువజన ఆర్యవైశ్య
### సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలు
### ఆషాడమాసంలో అంబరాన్నంటిన సంబరాలు,

పాలకుర్తి జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో పాలకుర్తి మండల, పట్టణ, మహిళ, యువజన ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో దాతల ఆర్దిక సహకారాలతో తీరొక్క రకాల వంటలతో మహిళలు ఆడపడుచులు కోలాటాలతో ఆర్కెస్ట్రా కళాకారుల ఆటపాటలతో విన్యాసాలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ చూడ ముచ్చటగా సామూహిక వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంత కలిసి వనభోజనాలకు రావడం చాలా సంతోషమని అన్నారు. ఇలాగే ఆర్యవైశ్యుల ఐక్యత చాటి మనమంతా ఒకటే అని ఆయనే అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూఆషాడమాసంలో ఏలాంటి ఆపదలు ,ఆటంకాలు రాకుండా తమ కుటుంబాలు పిల్లలు పాడిపంటలు ఆరోగ్యాలు వ్యాపారాలు చల్లంగా చూడాలని గ్రామ దేవతలకు కులదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని ఇరుగుపొరుగు వాళ్ళు స్నేహితులు బంధుమిత్రులతో వనభోజనాలకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సమేతంగా ఆనందంగా ఆటపాటలతో కాలక్షేపం చేస్తూ విందు వినోద్లలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాపాక రఘు, వనభోజన కమిటీ చైర్మన్ నంగునూరి సోమేశ్వర్,వైస్ చైర్మన్ దొడ్డ వెంకటేశ్వర్లు,జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా కోశాధికారి బెజగం బిక్షపతి, జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,జిల్లా మహిళ అధ్యక్షురాలు మాధంశెట్టి వరుదిని, మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు చారగొండ్ల శివ,అదనపు కార్యదర్శి పబ్బ సంతోష్,నంగునూరి రవీందర్, నంగునూరి మహేష్, రాపాక అనిల్, బొగ్గారాపు నాగరాజు,తమ్మి స్రవంతి, బోనగిరి రమాదేవి, ఇమ్మడి వీరమణి,కమిటీ సభ్యులు,కార్యవర్గం మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు వక్కల మల్లేష్ కుమారస్వామి ల తల్లి వక్కల ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చురు.ఇదే గ్రామానికి చెందిన దాసరి ఉప్పలయ్య మాజీ గ్రామ వార్డ్ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మహంకాళి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఆయన వెంట భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బతి వెంకట్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు,వార్డ్ సభ్యులు మరియు జిల్లా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ప్రైజీ మొదటి బర్త్ డే కార్యక్రమానికి హాజరైన రిపోర్టర్లు




ఆత్మకూరు జూలై 13, మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రిపోర్టర్ తనుగుల సంపత్ కుమార్తె చిన్నారి ప్రైజీ ని ఆత్మకూరు రిపోర్టర్లు వంగేటి ప్రభాకర్ (ఇదే నిజం దినపత్రిక) ,కోల రాజేందర్ (జ్యోతి దినపత్రిక), పెరుమాండ్ల శ్రీనివాస్( సూర్య దినపత్రిక), ఆర్షం మధుసూదన్ (వార్త దినపత్రిక), రాజు (ప్రజా గొంతుక దినపత్రిక), అర్షం సుధాకర్( నేటి తరంగాలు), కె. వేణుగోపాల్ (నవజ్యోతి) రిపోర్టర్లు చిన్నారి ప్రైజీ నీ ఆశీర్వదించారు.

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావుకు సంతాపం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య):ప్రముఖ సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు సినిమా రంగం గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు. కోట శ్రీనివాసరావు విలక్షణ వెండితెర నటుడు అని వారితో తనకున్న ఆత్మీయా సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని కి ఘన సన్మానం



**ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు**

ఆత్మకూరు జూలై 13, మేజర్ న్యూస్ (సూర్య): 2024లో ప్రకటించినటువంటి సివిల్స్ ఫలితాలలో 11వ ర్యాంకు సాధించిన ఇట్టబోయిన సాయి శివాని ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీరుకుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో కఠోర శ్రమ చేస్తే తప్ప సివిల్స్ లో ర్యాంకు సాధించడం అంతా సులభం కాదు అని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,గొప్ప సంకల్పంతో,గొప్ప లక్ష్యంతో కష్టపడి సాయి శివాని దేశవ్యాప్తంగా 11వ ర్యాంక్ సాధించిందన్నారు.కష్టపడి చదివేటువంటి వారికి ఏది కూడా అడ్డు కాదు అని, ఎటువంటి కోచింగ్ లు తీసుకోకుండా, స్వతహాగా ఇంట్లోనే ఒంటరిగా కష్టపడి ఉత్తమ ర్యాంకు సాధించిందని,తనకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని మరియు ఆమె తల్లిదండ్రులు,పరకాల ఆర్డిఓ డా.కె.నారాయణ,ఎ.ఎస్.ఓ మేడ ప్రవీణ్,బాలకృష్ణయ్య జిల్లా ఉద్యోగుల జేఏసీ కే.ప్రశాంత, తెలంగాణ ఉద్యమకారులు మాజీ సర్పంచ్ లు అర్షం బలరాం, వక్కల కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనుగోటి సత్యనారాయణ, ఎరువులు విత్తనాలు షాపుల జేఏసీ వర్షం కుమార్ తో పాటు మహిళలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుతో నరకం అనుభవిస్తున్నాం



**ఆ రోడ్డు దాటాలంటే బురదలో కాళ్లు పెట్టాల్సిందే**

గూడూరు జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్రంలోని పట్టణాలే కాకుండా చిన్న చిన్న గ్రామాలు తండాలు కూడా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో కూడా వర్షాకాలం వస్తే ఈ రోడ్డు పై నడవాలంటే నరకం అనుభవిస్తున్న తండా ప్రజలు ఈ పరిస్థితి ఎక్కడ మారుమూల గ్రామపంచాయతీ పరిధిలో కాదు గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కలకత్తా తండాలో చోటు చేసుకుంది గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే పక్కనే ఉన్న కలకత్తా తండా లోని ప్రధానమైన రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి నెలకొంది తండాలోని ప్రధానమైన రోడ్డు కావడంతో రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాల్వ లేకపోవడంతో చిన్న వర్షం పడ్డ కానీ రోడ్డు బురద మయంగా మారుతుంది తండావాసులు నరకం అనుభవిస్తున్నారు నాయకులు అధికారులు స్పందించి ఇకనైనా ఈ రోడ్డును బాగు చేయాలని తండావాసులు కోరుకుంటున్నారు,



**వాంకుడోత్ అనిల్ మా కలకత్తా తండాలోని రోడ్డుతో గత కొన్ని సంవత్స రాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాము ఈ రోడ్డు దాటి మా ఇంటికి వెళ్లాలంటే ప్రతిరోజు నరకం అనుభవిస్తున్నాము దయచేసి మా రోడ్డును బాగు చేయండి.**

## ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం బిసి రిజర్వేషన్లు అంటే ముమ్మాటికి రాజకీయ డ్రామా...

### బీసీ సమాజాన్ని వంచన చేయడమే....

### ముఖ్యమంత్రి నేతృత్వంలో అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లాలి....

### మాలోతు కవిత..



మహబూబాబాద్ జూలై 13, మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిసి ఆర్డినెన్స్ పైన పాత్రికేయుల సమావేశాన్ని మాజీ ఎంపీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరచినవి. కాని ఆయా రాష్ట్రాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బిసి రిజర్వేషన్లు కల్పించుకునే విధంగా రాజ్యాంగం తొలి రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర అసెంబ్లీ లకు అధికారమిచ్చిందన్నారు.ఆ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన అధికారంతో తమిళనాడు, బీహార్, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాలు బీసీలకు కొంత శాతం రిజర్వేషన్లు కల్పించాయి. ఈ నేపథ్యంలో 1993లో ఇంద్రా సహానీ వర్సెస్ ఇండియన్ గవర్నమెంట్ కేసులో సుప్రీంకోర్టు కోర్టు రిజర్వేషన్లు మొత్తంగా 50శాతీనికి మించకూడదు అని గరిష్ఠ పరిమితి విధిస్తూ తీర్పునిచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో అప్పటికే 69 శాతం రిజర్వేషన్లు(బిసిలకు శాతం, ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు) అమలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఆ రిజర్వేషన్లు ప్రశ్నార్థకంగా మారడంతో అప్పుడు తమిళనాడు రాష్ట్ర రిజర్వేషన్ల చట్టానికి రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పొందుపరిచి చట్టబద్ధత కల్పించాలని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత స్వయంగా అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు ను కలిసి రాజకీయంగా ఒత్తిడి పెంచి, అనివార్యత సృష్టించడంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చిందనీ తెలిపారు.మన దగ్గర 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఉండగా, ఆ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు విధించిందిన 50శాతం గరిష్ట పరిమితికి విరుద్ధమని హైకోర్టు, సుప్రీంకోర్టు లు స్పష్టం చేయడంతో తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో ఈ ఒక్కసారికి పాత పద్ధతిలో అవకాశం ఇవ్వాలని, ఆ తర్వాత పాలక మండలి ఎన్నికల్లో 50శాతం గరిష్ట పరిమితి నిబంధనను పాటిస్తామని అఫడేవిట్ ను ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విన్నవించుకుంటే,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018 లో కేసీఆర్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చి, దానికి జీవో 396 ఇచ్చింది. ఆ జీవో సవాల్ చేస్తూ కాంగ్రెస్ సర్పంచ్ స్వప్నా రెడ్డి, సర్పంచుల సంఘం నాయకుడు గోపాల్ రెడ్డి లు హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. హైకోర్టు ఆ జీవో కొట్టివేయగా, దానిపై కేసీఆర్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీల్ చేసిందనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ 50శాతం గరిష్ట పరిమితి దాటొద్దని హైకోర్టు తీర్పును సమర్థించిందన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల 23శాతం కేటాయించి 2019లో ఎన్నికలు నిర్వహించారన్నారు.నేతృత్వంలో అఖిలపక్షన్ని ప్రధాన మంత్రి వద్దకు తీసుకెళ్లాలని, దాని ద్వార కేంద్రం పై రాజకీయ ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ పార్టీ కోరుతున్నదనీ తెలిపారు. నాలుగు నెలలవుతున్నప్పటికీ ఆ ప్రయత్నమే చేయకపోగా మరోసారి అదేవిషయంలో ఆర్డినెన్స్ ఇవ్వాలనుకోవడం బీసీ సమాజాన్ని మోసం చేయడమే అన్నారు. రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చడమొక్కటే పరిష్కారమని, అది కాకుండా ఆర్డినెన్స్ ద్వారా 42శాతం బీసీ రిజర్వేషన్లు అంటే ముమ్మాటికీ రాజకీయ డ్రామా. బీసీ సమాజాన్ని వంచన చేయడమే. బీసీ లను మోసం చేసింది ఇక చాలు అని హెచ్చరించారు.కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ, మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు ,మాజీ మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, యళ్ళ మురళీధర్ రెడ్డి,తేళ్ల శ్రీనివాస్ ,వుకంటి యాకుబ్ రెడ్డి ,ముత్యం వెంకన్న గౌడ్,మాజీ జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా,మర్నేని రఘు,బొడ లక్ష్మణ్ ,మర్నేని కిరణ్ కుమార్,నరసింహ నాయక్ ,అసిఫ్ అలీ,పొన్నాల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.